సాహో స్వప్నిల్

పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో కాంస్యం

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మూడో పతకం › 11





# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శుక్రవారం FRIDAY 2.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ǁ సంచిక (Issue): 38 ǁ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

శుక్రవారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి పగలు 3-27 వరకు. నక్షత్రం: ఆరుద్ర ఉదయం 10-59 వరకు, తదుపరి పునర్వసు. వర్జ్యం: రాత్రి 11-29 నుంచి రాత్రి 1-09 వరకు. రాహుకాలం: ఉదయం 10-45 నుంచి పగలు 12-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: లేదు. ఆశ్లేష కార్తె రాత్రి 10-16 గంటలకు. మాస శివరాత్రి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




గురువారం ఎస్సీ వర్గీకరణపై తీర్పు వెలువరిస్తున్న సుప్రీం కోర్టు ధర్మాసనం సభ్యులు వరుసగా జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ బీఆర్ గవాయ్, సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ సతీశ్‌చంద్ర మిశ్రా

# ఎస్సీ వర్గీకరణకు సుప్రీం పచ్చజెండా

## ఉప కులాల జయకేతనం

### అత్యున్నత న్యాయస్థానం చారిత్రక తీర్పు

**ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ అధికారం రాష్ట్రాలకు ఉన్నది**

**ఎస్సీల్లో మరింత వెనుకబడిన వారికి ప్రత్యేక కోటా రాజ్యాంగబద్ధమే**

**6:1 మెజార్టీతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు**

**వర్గీకరణ ఆర్టికల్ 14, 341(2) ఉల్లంఘన కాబోదు: సీజేఐ చంద్రచూడ్**


**ధర్మాసనంలోని ఆరుగురు సభ్యుల తీర్పుతో విభేదించిన జస్టిస్ బేలా త్రివేది**

**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రీమీలేయర్.. అభిప్రాయపడిన జస్టిస్ గవాయ్**

**2004 నాటి ఐదుగురు సభ్యుల తీర్పును పక్కనబెట్టిన తాజా ధర్మాసనం**

**తదుపరి మార్గదర్శకాలను అనుసరించాలని ప్రభుత్వాలకు న్యాయస్థానం సూచన**

**565 పేజీల సుప్రీం తీర్పుతో మూడు దశాబ్దాల పోరాటానికి ఒనగూరిన విజయం**




న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరించింది. వర్గీకరణ జరిపి షెడ్యూల్డ్ కులాల్లో సామాజికంగా, ఆర్థికంగా మరింత వెనుకబడి ఉన్న కులాలకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగపరమైన అధికారం ఉందని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఈ మేరకు గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 6:1 మెజార్టీతో తీర్పునిచ్చింది. రాజ్యాంగంలోని అధికరణ 341 ప్రకారం ఎస్సీలు సజాతీయులు కాబట్టి వర్గీకరణ చేయడానికి వీలు లేదంటూ 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం' కేసులో 2004లో › 13వ పేజీలో

- సుప్రీం తీర్పు మాదిగల పోరాటానికి దక్కిన విజయం వర్గీకరణ కోసం చిత్తశుద్ధితో బీఆర్ఎస్ కృషి: కేటీఆర్
- పోరాట అమరుల కుటుంబాలను ఆదుకున్నది బీఆర్ఎస్సే కేసీఆర్ కృషి వల్లే తెలంగాణ అసెంబ్లీ తీర్మానం: హరీశ్
- చరిత్రాత్మక తీర్పుతో వెనుకబడిన కులాలకు న్యాయం వర్గీకరణ ఉద్యమకారులకు అభినందన: ఆర్ఎస్ ప్రవీణ్
- 30 ఏండ్ల పోరాట ఫలం.. చివరకు ధర్మమే గెలిచింది అమరులైన బిడ్డలకు ఈ గెలుపు అంకితం: మందకృష్ణ
- త్యాగాల ఫలితమే సుప్రీం తీర్పు: వంగపల్లి శ్రీనివాస్
- దళితలందరికీ ఇది పండుగ రోజు: ఎర్రోళ్ల శ్రీనివాస్

### ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్గీకరణ తీర్పు వర్తించేలా ఆర్డినెన్స్ తెస్తాం: సీఎం రేవంత్



2016లో ప్రధానిని కలిసి ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించాలని విన్నవిస్తున్న అప్పటి సీఎం కేసీఆర్

### వర్గీకరణకు కేసీఆర్ బాసట

- పోరాటానికి ఆది నుంచీ బీఆర్ఎస్ అండ › 13
- రాష్ట్ర ఏర్పాటు వెంటనే అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం
- ఎస్సీ వర్గీకరణ కోరుతూ ప్రధానికి కేసీఆర్ వినతి

# అవమానంపై ఆగ్రహజ్వాల

## ఆడబిడ్డలకు అండగా ఎలుగెత్తిన తెలంగాణ.. అసెంబ్లీలోనూ, బయటా నిరసనలు

**రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళనతో అట్టుడికిన అసెంబ్లీ**

**మహిళా ఎమ్మెల్యేలకు మళ్లీ అవమానం.. నాలుగున్నర గంటలు నిలబడినా మాట్లాడేందుకు దక్కని అవకాశం**

**క్షమాపణ చెప్పాలంటూ సీఎం చాంబర్ ముందు బైఠాయింపు.. కేటీఆర్ సహా బీఆర్ఎస్ శాసనసభ్యుల అరెస్ట్**

మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సిద్దిపేటలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు





అసెంబ్లీలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను సభ నుంచి బలవంతంగా బయటకు తీసుకెళ్తున్న భద్రతా సిబ్బంది

- మహిళా శాసనసభ్యుల మీద సీఎం అనుచితవ్యాఖ్యలపై దద్దరిల్లిన అసెంబ్లీ
- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులు
- రేవంత్, భట్టి క్షమాపణకు డిమాండ్
- స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు
- అవాంతరాల మధ్యే కొనసాగిన అసెంబ్లీ
- మైక్ ఇవ్వాలని మహిళా ఎమ్మెల్యేల పట్టు
- ఆందోళనపై 'అధికార' సభ్యుల అవహేళన
- బీఆర్ఎస్ నిరసనపై మార్షల్స్ ప్రయోగం

చైర్‌లో స్పీకర్.. సభా నాయకుడిగా సీఎం రేవంత్‌రెడ్డి.. పక్కనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. 9 మంది ఇతర మంత్రులు.. ఇద్దరు విప్‌లు.. మొత్తంగా 52 మంది సభ్యులు.. 'నాది ఆదివాసీ రక్తం. మహిళలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను' అని చెప్పిన మంత్రి సీతక్క అక్కడే ఉన్నారు. 'మహిళలంటే ఆదిపరాశక్తులు' అన్న మంత్రి కొండా సురేఖ కూడా ఆ పక్కనే ఉన్నారు. కానీ, సీఎం వ్యాఖ్యలపై సభలో క్లారిఫికేషన్ ఇచ్చుకొనేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి నాలుగున్నర గంటలు నిల్చొనే ఉన్నా.. ఏ ఒక్కరూ వారిని కూర్చోవాలని చెప్పలేదు. ఇదీ.. గురువారం తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన మరో అవమానం. పైగా, వారి నిరసన బయటి ప్రపంచానికి కనిపించకుండా, కెమెరా వారివైపు తిప్పనీయకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవటం గమనార్హం. › 2



తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి

# కాంగ్రెస్‌ది రాక్షసానందం

## అసెంబ్లీలో అమానవీయ ఘటన చరిత్రలో మరకగా మిగిలిపోతది

- ఇందిరమ్మ పాలనంటే మహిళల్ని అవమానించుడా?
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వేధింపులు.. నిలదీస్తే నిందలా?
- ఈ ముఖ్యమంత్రికి ఎందుకంత భయం? అభద్రత?
- 4 గంటలు నిలబడినా మాట్లాడేందుకు మైక్ ఇవ్వరా?
- చట్టసభల్లోనూ మహిళలపై వివక్షను చూపుతారా?
- చీమలు పెట్టిన పుట్టల్లో దూరింది నువ్వు కాదా.. రేవంత్!
- అదృష్టంకొద్దీ ముఖ్యమంత్రి పదవి దక్కగానే మహిళలపై కుసంస్కారంగా మాట్లాడతారా?
- ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి మండిపాటు
- రేవంత్, భట్టి క్షమాపణలు చెప్పాలని డిమాండ్

› 2


“నాడు నేను ఒక్కదాన్ని పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు నీ ప్రతిపక్ష హోదా పోయిందా? ఆ రోజు ఇంటికి వచ్చినప్పుడు నీ వల్లే నా ప్రతిపక్ష హోదా పోయిందని ఎందుకు చెప్పలేదు? ఐదేండ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకొచ్చింది? అంటే.. 'నువ్వు రేవంత్‌రెడ్డిని పార్టీలోకి తీసుకొచ్చినందువల్ల నాకు సీఎం పదవి రాకుండా పోయింది' అనే ఫ్రస్ట్రేషన్ భట్టిలో కనిపిస్తున్నట్టు అర్థమవుతున్నది.

-సబితాఇంద్రారెడ్డి

## హిమాచల్‌లో వర్ష బీభత్సం

ఐదుగురి మృతి.. 50 మంది మిస్సింగ్ › 7

ఇళ్లు, రోడ్లు, వంతెనలు ధ్వంసం



# నేడు అసెంబ్లీకి జాబ్ క్యాలెండర్

**కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులపై సబ్ కమిటీ**

**ధరణి నివేదికపై నేడు అసెంబ్లీలో చర్చ**

**వయనాడ్‌కు సాయం.. క్యాబినెట్ ఆమోదం**

హైదరాబాద్, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ): ఉద్యోగ నియామకాల కోసం రూపొందించిన జాబ్ క్యాలెండర్‌కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం అసెంబ్లీలో ఈ వివరాలను ప్రకటించనున్నది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. ప్రతిపక్ష నేతలు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే › 3వ పేజీలో

# పింఛన్ నెల లేటైతే బ్రహ్మాండం బద్ధలైతదా?

**అర్ధగంట కరెంటుపోతే కొంపలు మునుగుతయా?**

**అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం వ్యాఖ్యలు**



కరెంటు పోయిందని, పింఛన్ రాలేదని నిరసన దేనికి? అర్ధగంట కరెంటు పోతే ఏమైతది? ప్రళయమా.. బ్రహ్మాండం బద్ధలవుతుందా? పింఛన్లు 15రోజులు, నెల రోజులు ఆలస్యమైతే కొంపలు మునిగిపోతయా ? సభలో మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన విషయం చిన్న అంశం. దానిని దిగమింగుకొని ఒక మెట్టు దిగిరావాలి. బీఆర్ఎస్ వాళ్లు చర్చలో పాల్గొనాలి.

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# ఫోర్త్ సిటీగా 'బేగరికంచ'



- న్యూయార్క్‌ను తలదన్నేలా నిర్మిస్తాం
- 3 నెలల్లో రీజినల్ రింగ్‌రోడ్డు పనులు
- బేగరికంచ వరకు మెట్రోను విస్తరిస్తాం
- ఫార్మాసిటీ కోసం భూములు కోల్పోతున్న రైతులు అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం
- మీర్‌ఖాన్‌పేట్‌లో స్కిల్ యూనివర్సిటీ
- శంకుస్థాపన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి
- అక్కలతో బీఆర్ఎస్ రాజకీయం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 'స్కిల్' బిల్లును ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు
- కొద్దిపాటి మార్పులతో సభ ఆమోదం
- ఇందులోనూ ఫీజురీయింబర్స్‌మెంట్
- వర్తించనివారికి ఫీజు తగ్గించే చాన్స్: భట్టి
- జిల్లాలకూ శాఖలు విస్తరిస్తాం: శ్రీధర్‌బాబు

రంగారెడ్డి/హైదరాబాద్, ఆగస్టు 1(నమస్తే తెలంగాణ): న్యూయార్క్‌ను మించి అధునాతన హంగులతో 'బేగరికంచ'ను ఫోర్త్ సిటీగా ప్రభుత్వం అభివృద్ధి చేయబోతున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లు ఉండగా మరో కొత్త నగరాన్ని నిర్మించబోతున్నట్టు తెలిపారు. బంజారాహిల్స్ మాదిరిగా ఈ ప్రాంత ప్రజలు గొప్పగా చెప్పుకునేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'కి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మరో ఇద్దరు మంత్రులతో కలిసి రేవంత్‌రెడ్డి భూమిపూజ చేశారు. దీంతోపాటు అక్కడే ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ › 3వ పేజీలో